కొండపల్లి శ్రీనివాస్‌ను కలిసిన ఎం.కె కెనాల్ అధినేత మజ్జి ఉమామహేష్

విశాలాంధ్ర - పద్మనాభం : గజపతి నగరం శాసనసభ్యులుగా ఎన్నికైన కొండపల్లి శ్రీనివాస్ సచివాలయంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ), గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం, ఎన్నారై సాధికారత, సంబంధాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విజయవాడలో ఎం.కె కెనాల్ అధినేత మజ్జి ఉమామహేష్ మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. నిరుద్యోగ సమస్య కార్యకర్తలు అందరిని సమతుల్యంగా చూసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు దానికి మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

నిజమైన ముదపాక రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం, ముదపాక గ్రామ పంచాయతీలో 2016వ సంత్సరములో టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ పూలింగ్ స్కీం పథకం క్రింద రైతులం, భూములు ఇచ్చారు అని,నిజమైన రైతులను ఆదుకోవాలని రైతులు తెలిపారు. పవన్ కళ్యాణ్ శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ముదపాక రైతులు మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు "డి" పట్టా పొందిన పేద రైతులకు ఆక్రమణలో ఉన్న పేద రైతులకు న్యాయం చెయ్యాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వంలో "లాండ్ పూలింగ్ స్కీం" పథకాన్ని అమలు దిశగా తీసికోని వచ్చారన్నారు. ఈ పథకంలో భాగంగా అసైన్డ్ రైతులు ఆక్రమణలో ఉన్న రైతులను గుర్తించి వారి దగ్గర భూమిని ప్రభుత్వం సేకరించి ఆ భూమిని అభివృద్ధి చేసి తిరిగి ఆ రైతులకు అసైన్డ్ భూమి అయితే ఒక ఎకరాకు 800 చ!! గ!!, ఆక్రమణ భూమి అయితే ఒక ఎకరాకు 450చ!! చొప్పున వారి పేరున రిజిస్ట్రేషన్ చేసి ఆ రైతులకు సర్వ హక్కులు కల్పించుటకు ప్రభుత్వం వారు " ల్యాండ్ పూలింగ్ స్కీం' పథకాన్ని రాష్ట్రంలో తీసుకువచ్చారు. ఈ పథకానికి రైతులందరూ మాకు పూర్తి హక్కులు దాఖలుపడుతున్నాయని ఆశతో ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన ల్యాండ్ పూలింగ్ పథకానికి భూములిచ్చేందుకు అంగీకరించారు. ఈ పథకం ద్వారా పేదలైన "డి" పట్టా మరియు ఆక్రమణ రైతులకు , సొంత ఇల్లు లేని పేదలకు ఒకేసారి ఈ పథకం ద్వారా మేలు జరుగుతుందని అంగీకరించామన్నారు. ఒక గొప్ప పథకాన్ని గత తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసినారు. ఈ పథకం ద్వారా రైతులకు మరియు ఇల్లు లేని నిరుపేదలకు మేలు జరుగుతున్నదని పూర్తిగా నమ్మి మా ముదపాక గ్రామ పంచాయతీ రైతులు అందరము ఈ యొక్క 'ల్యాండ్ పూలింగ్ స్కీం పథకం క్రింద భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చాము. అప్పటి విశాఖ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్.డి.ఓ. పెందుర్తి తహసీల్దార్ ఇతర రెవిన్యూ అధికారుల సమక్షంలో మా యొక్క ముదపాక గ్రామ

పంచాయతీలో పలుమార్లు గ్రామ సభలు నిర్వహించి మా యొక్క గ్రామ రైతులందరి సమ్మతితో ఈ యొక్క "ల్యాండ్ పూలింగ్ స్కీం" పథకాన్ని మా యొక్క ముదపాక గ్రామా పంచాయతీలో ప్రారంభించారు. ఆ తరువాత రెవెన్యూ అధికారులు సమక్షంలో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సర్వే సమయంలో అప్పటి వీ ఆర్ వో ప్రలోభపడి ఓ వర్గం సర్వే లో అసలు భూమిలేని వారిని తప్పుగా లిస్ట్ లో పేర్లను చేర్చాడని తెలిపారు. ఉదాహరణకు ఒక ఎకరా భూమి వుంటే 3 నుంచి 5 ఎకరాలు భూమి ఉన్నట్టుగా సర్వే లిస్ట్ లో చేర్చినారు. ఈ తప్పిదము వలన నిజమైన భూమి కలిగిన కొంత మంది రైతులకు అన్యాయం జరిగింది. ఈ విషయమై ల్యాండ్ పూలింగ్ కేం విధానం నకు భూములు అర్పిన నిజమైన రైతులు విశాఖ జిల్లా కలెక్టర్ కి నివేదించుకోగా సదరు సర్వే పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి పద్ధతి ప్రకారం "ర్యాండ్ పూలింగ్ పథకాన్ని నిర్వహించినారు. కలెక్టర్ , ఇతర అధికారులు వారి విధి నిర్వహణ వారు చేసినారు. ఇక్కడ తప్పులు చేసింది ఓ వర్గం , అప్పటి వీ ఆర్ వో మిగతా ఏ ఒక్కరికి ఇక్కడ జరిగిన వాటితో సంబంధం లేదు అని, మా నిజమైన ముదుకు రైతులు అందరికి తెలిసిన విషయమే నని తెలిపారు .అనవసరంగా మా గ్రామంలో జరిగిన 'బ్యాండ్ పూలింగ్ స్వీం పథకంలో జిల్లా కలెక్టర్ గారి పైన పలుమార్లు ఓ దినపత్రిక అవాస్తవాలు రాయడం వల్ల గ్రామంలో గల నిజమైన హక్కులు పొందిన రైతుల యొక్క భూములు తప్పుడుగా సంక్రమించినట్లు సమాజములో భాదించే అవకాశం ఉందన్నారు. సమావేశంలో రైతులు జీ. దేముడు, అప్పన్న, రమణ, ముదపాక రాము, నేలాపు మంగమ్మ, బోని అప్పల నర్స పాల్గొన్నారు.

అనుమతులు లేని వైసీపీ కార్యాలయాలకు నోటీసులు..

ఎండాడ, రాజుపాలెం భవనాలకు ప్లాన్ లేదని స్పష్టం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : గత ఐదేళ్ల అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ పార్టీ కార్యాలయాలకు కనీస అనుమతులు కూడా తీసుకోకుండా ఇంద్ర భవనాలు నిర్మించేసారని, వాటిపై చర్యలు తీసుకోవాలని జనసేన నేత మూర్తి యాదవ్ ఫిర్యాదులో భాగంగా శనివారం జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు వైసిపి కార్యాలయాలకు నోటీసులు అందజేశారు. విశాఖ జిల్లా పరిధిలో విశాఖ రూరల్ మండలం ఎండాడ గ్రామ సర్వేనెంబర్ 175 /4 లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని లీజు రూపంలో తీసుకున్న వైసీపీ, పార్టీ కార్యాలయ నిర్మాణానికి కనీస అనుమతులు తీసుకోకపోవడంపై జీవీఎంసీ అధికారులు ఇప్పుడు కళ్ళు తెరిచారు. ఈ భవనాలు ఏడాది క్రితమే నిర్మాణం పూర్తయ్యాయి. రోజు పార్టీ ఈ పార్టీ కార్యాలయంలోనే మీడియా సమావేశాలతో పాటు సమీక్షలు నిర్వహిస్తున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కనీసం ప్లాను కూడా తీసుకోకపోవడం, తాజాగా కూటమి ప్రభుత్వం రావడంతో వైసీపీ నేతలు ప్లాన్ కోసం అనుమతులు పెట్టడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. జీవీఎంసీ పరిధిలో ఎలాంటి నిర్మాణం జరిగిన జీవీఎంసీ లోనే దరఖాస్తు చేసుకోవలసి ఉన్నప్పటికీ వీఎంఆర్డీఏ లో అనుమతులు చేసుకోవడంతో చిక్కులు తలెత్తాయి. అయితే వీటిని ఆగమేఘాల మీద అనుమతులు ఇవ్వాలని ఇద్దరు అధికారులు ప్రయత్నించినప్పటికీ కింద స్థాయి ప్రణాళిక విభాగం అధికారులు వీటిని తిప్పి పంపారు. శనివారం జూన్ 2 అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఆధ్వర్యంలో నోటీసులు అందజేశారు. గత 525 రోజులుగా ఎల్ టి పి సుబ్రహ్మణ్యం వద్ద ఈ భవనాల దస్త్రం పెండింగ్ లోనే ఉంది. కొంతమంది జిల్లా అధికారుల సలహాతో గత రెండు రోజుల క్రితం వైకాపా నేతలు రూ. 14 లక్షలు ఫిజులు చెల్లించి ఎల్ టీ పి లాగిన్ నుంచి వి ఎం ఆర్ డి ఏ లో ప్లానింగ్ సెక్షన్ కు పంపించారు. ఈ భవన నిర్మాణ అనుమతులు తమ పరిధిలోకి రావని, జీవీఎంసీ చూడాల్సి ఉందని వీఎంఆర్డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్ తిరిగి వెనక్కి పంపారు. అటు జీవీఎంసీలో వచ్చిన ఫిర్యాదులు నేపథ్యంలో రెండు చోట్ల ఉన్న భవనాలకు స్థానిక జోనల్ ప్లానింగ్ అధికారులు పేరుతో నోటీసులు జారీ చేశారు. అటు అనకాపల్లి జిల్లా రాజు పాలెం గ్రామ సర్వేనెంబర్ 75/3 లో 1.75 ఎకరాల భూమిని గతంలో కాపు కార్పొరేషన్‌కు కేటాయించారు. వి ఏం అర్ డి ఏ నిధులతో చుట్టూ ప్రహరీ గోడ కూడా నిర్మించారు. అనంతరం 2022లో వైసిపి కార్యాలయానికి ఇదే స్థలం అప్పగించారు. జాతీయ రహదారికి సమీపంలో ఉండడంతో ఈ ప్రాంతంలో ఎకరా కనీసం రూ. 10 కోట్ల వరకు ధర పలుకుతుంది. వైసిపి పెద్దలు చక్రం తిప్పి ఏడాదికి కేవలం ఎకరాకు 1000 రూపాయలు చొప్పున చెల్లించేలా 33 ఏళ్లకు లీజుకు తీసుకున్నారు. అంటే ఏడాదికి కేవలం 1750 రూపాయలు మాత్రమే ప్రభుత్వానికి చెల్లించే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. జీవో 340 ప్రకారం రాజకీయ పార్టీలకు, సంస్థలకు స్థలాలు కేటాయించాల్సి వస్తే ప్రజాధనంతో అభివృద్ధి చేయని, ప్రభుత్వ బంజర భూములను మాత్రమే కేటాయించాల్సి ఉన్నప్పటికీ, అటు విశాఖ జిల్లాలో ఎండాడ వద్ద అయినా, ఇటు అనకాపల్లి జిల్లాలో రాజుల పాలెం వద్ద అయినా జాతీయ రహదారులకు దగ్గరలో, అభివృద్ధి చెందిన ప్రాంతాల్లోనే ఖరీదైన భూములను కారు చౌకగా వైసీపీ పార్టీ కార్యాలయాలకు కేటాయించడం పై పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ భవన నిర్మాణ అనుమతులకు కనీసం రూ 17 లక్షల వరకు చెల్లించాల్సి ఉంది. మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పేరు మీద భవన నిర్మాణం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేశారు. అయితే ఫీజులు చెల్లించకపోవడంతో ఈ దరఖాస్తు ఆన్లైన్లోనే 351 రోజులు గా పెండింగ్ లోనే ఉంది. శనివారం ఈ రెండు కార్యాలయకు ప్లానింగ్ అధికారులు నోటీసులు గోడకు అతికించారు. వారం రోజుల్లో నోటీసులకు సమాధానం ఇవ్వాలని తెలిపారు. లేదంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఘనంగా ఏరువాక పున్నమి వేడుకలు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారికి జేష్ఠ పౌర్ణమి సందర్భంగా మూడో విడత చందనం సమర్పణ జరిగింది. అదేవిధంగా కృష్ణాపురం గోశాల లో ఈఓ ఎస్ శ్రీనివాసమూర్తి ఏరువాక పున్నమి శుక్రవారం నాడు నాగలి పట్టి పొలం దుక్కి దున్నడం ప్రారంభించారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం, పౌర్ణమి తిథులలో జ్యేష్ఠ పౌర్ణమికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ పవిత్రమైన రోజున వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు రైతులందరూ తమ పొలాల్లో భూమి పూజను చేస్తారు. ఇది అనాది కాలం నుంచి వస్తున్న ఆచారం. ఈ సమయంలో తమ పొలాల్లో ఎద్దులతో నాగలితో దుక్కి దున్నడాన్ని 'ఏరువాక' అంటారు. ఏరు అంటే ఎద్దులను కట్టి దున్నడానికి ఆరంభమని చెబుతారు. ఈ వేడుకను శాస్త్ర పరంగా ప్రారంభిస్తారు అంటే ఈ పర్వదినాన వ్యవసాయ పనులు ప్రారంభించడం అని అర్థం. ఏరువాక పూర్ణిమను సీతాయజ్ఞం అని సంస్కృతంలో ఉద్వృషభ యజ్ఞం అని, కన్నడంలో కారణి పబ్బం అని జరుపుకుంటారు.

ఆపద ప్రబంధన్ పురస్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విపత్తుల నిర్వహణలో అద్భుత కృషి చేసిన, ఉత్తమ సేవలందించిన సంస్థలకు, వ్యక్తులకు 2025 సంవత్సరానికి గాను అందజేయు సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కారాల నిమిత్తం ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులను సుభాష్ చంద్రబోస్ జయంతి రోజున ప్రకటిస్తారని పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవార్డులను ప్రతి సంవత్సరం జనవరి 23న ఒక సంస్థకు లేదా ఒక వ్యక్తికి వరుసగా రూ. 51 లక్షలు/5 లక్షల నగదు పురస్కారాలను అందజేస్తారని వివరించారు. జూలై 01, 2024 నుంచి ఆగస్టు 31, 2024 వరకు %https://awards.gov.in% వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ విధానంలో దరఖాస్తులను సమర్పించవచ్చని సూచించారు. జూలై ఒకటో తేదీ నుంచి సంబంధిత సైట్ ఓపెన్ అవుతుందని, అర్హులైన వారు దరఖాస్తులను సమర్పించుకోవాలని సూచించారు.

ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎం.వి.ఆర్ రాజు

మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆర్.పద్మశ్రీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా సైకాలజీ విభాగ ఆచార్యులు ఎం.వి.ఆర్ రాజు నియమి తులయ్యారు. శనివారం సాయంత్రం ఆయన ఆచార్య కె.శ్రీనివాస రావు నుంచి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎం.వి.ఆర్ రాజును ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌లు అభినందించారు. ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కెమికల్ ఇంజనీరింగ్ ఆచార్యులు ఆర్.పద్మశ్రీ నియమితులయ్యారు. శనివారం సాయంత్రం ఆమె పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌లు అభినందించారు. ఆచార్య ఎస్.కె భట్టి నుంచి ఆమె ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించారు.

పోలీసులు విస్తృతంగా తనిఖీలు

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలంలో పేకాట స్థావరాలపై శనివారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పేకాట స్థావరాలుకు సంబంధించిన అనుమానిత వ్యక్తులు యొక్క వాహనాలను తనిఖీ నిమిత్తం ఆనందపురం పోలీసు అధికారులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ లేఅవుట్ దగ్గరలో దిబ్బడి పాలెం రోడ్లో , గుత్తా శ్రీనివాసరావు కు చెందిన చందన హోటల్ గంభీరం రోడ్డు లో ముమ్మరంగా వాహనములు తనిఖీ చేసారు. ప్రతి వాహనం యొక్క వివరాలు నమోదు చేసుకొని ఇందులో భాగంగా ఆనందపురం సీఐ టీవీ తిరుపతిరావు ఆధ్వర్యంలో 2 టీములుగా ఏర్పడి ఒక టీముకు ఎస్సై సంతోష్ కుమార్ , రెండవ టీముకు ఎస్సై శివ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సిఐ తిరుపతిరావు మాట్లాడుతూ పేకాట ఆడినట్లయితే ఆడినట్లయితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అపోలోలో ఇద్దరు రోగులకు అరుదైన చికిత్స

విశాలాంధ్ర - విశాఖ సిటీ : అపోలో హాస్పిటల్‌లో - బహుళ కోమొర్బిడిటీలతో హై-రిస్క్ పేషెంట్లలో అయోర్టికా వాల్వ్ యొక్క నాన్-సర్జికల్ ట్రాన్స్‌కాథెటర్ రీప్లేస్‌మెంట్ చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్టు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. 63 ఏళ్ల, వృత్తిరీత్యా వైద్యుడు, డయాబెటిక్, హైపర్‌టెన్సివ్ గల రోగికి బృహ ద్ధమని కవాటం యొక్క ట్రాన్స్‌కాథెటర్ రీప్లేస మెంట్‌ని విజయవంతంగా చేసామన్నారు. ప్రక్రియ తర్వాత అతను బాగా మెరుగుపడ్డాడు. ఇఎఫ్ తో గుండె పనితీరు గణనీయంగా మెరుగుపడిందనీ, ప్రీ-ఆప్ ఈఎఫ్ 25 శాతం నుంచి 36 శాతంకి మెరుగుపడింది. అతని మూత్రపిండాల పనితీరు కూడా సాధారణ స్థితికి మెరుగు పడిందన్నారు. అదేవిధంగా 72 ఏళ్ల మహిళ రోగి తీవ్రమైన బృహద్ధమని సంబంధ స్టెనోసిస్‌తో బాధపడుతున్నారని నిర్ధారణ అయింది, ఒక కరోనరీ ఆర్టరీ వ్యాధి (సిఎడి) ఇందులో భారీ కాల్షియంతో కూడిన ఒకే నాళం-రైట్ కరోనరీ ఆర్టరీ (ఆర్‌సిఏ). ఆమె పరిస్థితికి బహుళ-దశల విధానం అవసరం. ప్రారంభంలో, ఆమె ఆర్‌సిఏకి రొటాబ్లేషన్ పెర్క్యుటేనియస్ కరోనరీ ఇంటర్వెన్షన్ , దాని తర్వాత ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ జరిగింది. ఈ ప్రక్రియలను డాక్టర్ బారుహ్ మరియు అతని కార్డియాలజీ బృందం నైపుణ్యంగా నిర్వహించింది. డాక్టర్ డికె బారువా ఈ ప్రక్రియల విజయంపై వ్యాఖ్యానించారు. అపోలో హాస్పిటల్స్ విశాఖపట్నంలో మా బృందం యొక్క నైపు ణ్యం మరియు అంకితభావం. మేము అధునాతన కార్డియాక్ కేర్ అందించడానికి మరియు మా రోగు లకు ఉత్తమ ఫలితాలను అందించడానికి కట్టుబడి ఉన్నాము.' అపోలో హాస్పిటల్స్ విశాఖపట్నం వైద్య పరమైన ఆవిష్కరణలు మరియు రోగుల సంరక్షణలో అగ్రగామిగా కొనసాగుతోంది, రోగుల జీవన నాణ్యతను గణనీయంగా పెంచే అధునాతన చికిత్సలు మరియు విధానాలను అందిస్తోందనీ చెప్పారు.

జాతీయ స్థాయిలో ఏయూకు స్థానం.. శోధ్‌గంగాలో 6వ స్థానం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : జాతీయ స్థాయిలో ఆంధ్రవిశ్వవిద్యాలయానికి 6వ స్థానం లభించింది. శోధ్‌గంగలో ఏయూకు జాతీయ స్థాయిలో 6వ స్థానం లభించింది. శనివారం ఉదయం ఏయూ గ్రంధాల యంలో నిర్వహించిన కార్యక్రమంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా గ్రంధాలయ సిబ్బందిని అభి నందించారు. అందరి సహకారంతో నేడు మెరుగైన స్థానాన్ని సాధించడం వీలయిందన్నారు. శతాబ్ది వేడుకలకు దగ్గరవుతున్న నేపధ్యంలో ఇటువంటి ప్రతిష్టాత్మక గుర్తింపు లభించడం చాలా ఆనందాన్నిస్తోందన్నారు. ఈ ప్రక్రియలో భాగమైన ప్రతీ ఉద్యోగికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం లభిస్తుం దన్నారు. గ్రంధాలయాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించడం, మౌళిక వసతుల కల్పన, సుందరీకరణ చేయడం, నూతనంగా రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయడం, గ్రంధాలయం పరిసరాలలో పచ్చదనం పెంచడం, టాయిలెట్స్ నిర్మాణం వంటివి విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, గ్రంధాలయాధికారి ఆచార్య పి.వెంకటేశ్వర్లు గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శిర్లపాలెంలో వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం శిర్లపాలెం గ్రామంలో శనివారం గంధవరం వాసవి క్లబ్ సభ్యులు అంతర్జాతీయ వాసవి క్లబ్ పిలుపు మేరకు 7 సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వీధి కూరగాయల వ్యాపారులకు 5 గురికి గొడుగులు, 40 మంది పాఠశాల విద్యార్థులకు (1,2,10 వ తరగతి) లకు నోట్ బుక్ పెన్, పెన్సిల్, షార్పన ర్ ఎరాజర్, : ట్రాఫిక్ పోలీస్ నకు 10 మాస్కులు, 1 టవల్, 10 మంది నూతన సభ్యులకు? 3400 లు చెల్లించుట ,వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆలయానికి 5 కేజీల బెల్ బ్రాండ్ రైస్, దీపం నూనె ఒక వాల్ క్లాక్ ,నేత్ర దానం నకు ఒక సభ్యుడు అంగీకారం తెలుపుతూ ఫారం పై సంతకం చేయడం, ఒకరికి తోపుడు బండి ఇవ్వడం తదితర 7 సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం క్లబ్ ప్రెసిడెంట్ తాటికొండ వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించగా గౌరవ అతిథి కుసుమంచి పాపారావు, ఆర్‌సివి. మన్మధరావు, జెసి గుప్తా జి, ఐపిసి బి.సన్యాసిరావు డిస్ట్రిక్ట్ ఇంచార్జి నాళం లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఘనంగా విశాలాంధ్ర దినపత్రిక 72వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - మధురవాడ : విశాలాంధ్ర దినపత్రిక 72వ వార్షికోత్సవ వేడుకలు శనివారం విశాఖపట్నం ఎడిషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విశాలాంధ్ర డెస్కె సిబ్బంది, విలేకరుల సమక్షంలో బ్రాంచ్ మేనేజర్ సనపల నర్సింహులు ముఖ్య అతిథిగా పాల్గొని కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ విశాలాంధ్ర 71 సంవత్సరాలు పూర్తి చేసుకొని 72 సంవత్సరంలోకి దిగ్విజయంగా అడుగుపెట్టిందని అన్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో భాగస్వామ్యులం అవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అక్షరమే ఆయుధంగా ప్రజభిప్రాయాలను, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిజాయితీతో నిక్కర్చిగా ప్రచురించే పత్రిక విశాలాంధ్ర అని కొనియాడారు. సామాజిక చైతన్యం, మూఢ నమ్మకాలపై అవగాహన కలిగిస్తూ, గిరిజన బడుగు బలహీన వర్గాలకు అండగా వుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వాండ్రాసి సత్యన్నారాయణ, మహిళ నాయకురాలు బేగం, జి.వేలంగిరావు, విశాఖ జిల్లా బ్యూరో రామకృష్ణ, విశాఖ ఎడిషన్ డెస్క్ సిబ్బంది టి.శివప్రసాద్, పి.భానుప్రతాప్, ఎల్.సత్యం, ఆర్.సంధ్య, యు.గంగాధర్, రమ తదితరులు పాల్గొన్నారు.

డయేరియాను అరికట్టాలి : డీపీఓ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - ఆనందపురం : వర్షాలు పడుతున్న నేపథ్యంలో డయేరియా వ్యాధి ప్రబల కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని విశాఖ జిల్లా పంచాయతీ అధికారి పి.శ్రీనివాసరావు తెలిపారు. ఆనందపురం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డయేరియా నిర్మూలన ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి గ్రామపంచాయతీ పరిధిలో సానిటైజేషన్, బ్లీచింగ్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, కలుషితం లేని త్రాగునీరు అందించాలని, ఎక్కడా కూడా నీరు నిల్వ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని మొదలగు విషయాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.అప్పలనాయుడు, ఈఓఆర్‌డి కె. రామారావు, ఆర్‌డబ్ల్యూస్ జెఈ మూర్తి, అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ నగర్‌లో అనధికార నిర్మాణం కూల్చివేత...



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జీవీఎంసీలో పట్టణ ప్రణాళిక విభాగం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనంలో నిర్మాణాలను శనివారం జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ జోన్ 3 ఏసిపి వెంకటేశ్వరరావు సారథ్యంలో సిబ్బంది కూల్చివేత చేపట్టారు. 26 వార్డు రామకృష్ణ నగర్, అక్కయ్య పాలేంలో బిఏ 1086/ 6325/ లో ప్లాన్ పొందిన అనధికార నిర్మాణాన్ని కూల్చివేత చేపట్టారు. ఈ నిర్మాణం పై వచ్చిన ఫిర్యాదులు నేపథ్యంలో పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.

ఎన్‌ఈడీసీ జాతీయ కార్యదర్శిగా నూకల సూర్యప్రకాష్



విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విశ్రాంత ఉపాధ్యాయులు, నూకల సూర్యప్రకాష్, (విశాఖ పట్టణం)ను జాతీయవాద విద్యవిధాన అభివృద్ధి మండలి(ఎన్ ఈడిసి) జాతీయకార్యదర్శిగా నియమించారు. నేటి నుంచి ఈ నియామకం అమలులోకి వస్తుందని మండలి జాతీయ అధ్యక్షులు మహేష్ దేగల ఓ ప్రకటనలో తెలిపారు. చల్లా దామోదర్ జాతీయ ఉపాధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. సూర్య ప్రకాష్ గతంలో పట్టబుద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేశారు.

వైజాగ్ ఫిలిం క్లబ్‌పై వైసీపీ నేతల కన్ను పడింది...

- సినీ పరిశ్రమ వాళ్ళకే ఈ క్లబ్ వాడుకోవాలి...
- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు..

విశాలాంధ్ర - పీఎంపాలెం : వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఏర్పాటు చేసన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైజాగ్ లో పెద్ద పెద్ద డైరెక్టర్లు సినిమా కనీసం ఒక్క సీన్ అయిన ఇక్కడ తీసేవారని, వైజాగ్ అనేది సినిమా పరంగా ఒక సెంటిమెంట్ ప్రాంతంగా ఉండేదన్నారు. సినిమాకు సంబంధించి అనేక మంది ఆంధ్రప్రదేశ్ నుంచే వెళ్లారని, హైద్రాబాద్‌లో ఉన్న ఫిల్మ్ క్లబ్‌ను ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని ఆలోచన ఉందని, గతంలో తోట్లకొండ పైన సుమారు 15 ఎకరాలు ఫిల్మ్ క్లబ్ కోసం కేటాయించడం జరిగిందన్నారు. తోట్ల కొండ పై ఫిల్మ్ క్లబ్ నిర్మాణానికి అంత సిద్ధం చేసేసరికి అక్కడ ఫిల్మ్ క్లబ్ పెడితే అన్ని రకాలుగా ఇబ్బందులు వస్తాయని పలు పత్రికల్లో రావడం జరిగిందని, తర్వాత తొట్ల కొండపై కాకుండా రామానాయుడు స్టూడియోలో పెడదామని 5 ఎకరాలు కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి 1630 మంది ఫిల్మ్ క్లబ్ లో మెంబెర్స్ ఉన్నారని, 2019 లో ప్రభుత్వం లో ఉన్న కొంత మంది పెద్దలు వింత ధోరణితో వ్యవహరించారని, ఆ పెద్దలు పెత్తనం అనేది విశాఖ పై పెద్ద ఎత్తున పడిందన్నారు. వ్యాపారాల పేరిట కూడా విశాఖ పై కన్ను పడిందని, రాడిషన్ హోటల్ 15 శాతం, బే పార్క్‌లో వాటాలు ఆ పెద్దలు కాజేసారన్నారు. చివరికి ఈ ఫిల్మ్ క్లబ్ పై కూడా వాళ్ళ కన్ను పడిందని, గత ప్రభుత్వం లో ఏ మాత్రం సినిమా ఇండస్ట్రీ కి సంబంధం లేని వ్యక్తుల చేతుల్లోకి క్లబ్ వెళ్ళిపోయిందన్నారు. వాళ్ళు మేనేజ్ మెంట్ ను తీసుకున్నాక ఇంకా వాళ్ళు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించారని , ఆ ప్రభుత్వ పెద్దలు ఈ క్లబ్ కు వైఎస్ఆర్ పేరు కూడా పెట్టేశారన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ లో కూడా స్పోర్ట్స్ కి సంబంధించిన వ్యక్తులు ఎవరు లేరని, ఏ క్లబ్‌లో లేని వింత ఆచారం ఈ క్లబ్‌కు తీసుకువచ్చారన్నారు. క్లబ్ అభివృద్ధి చెందాలి అంటే క్లబ్‌లో ఉన్న సభ్యుల సహకారం ఎంతో అవసరం అని, టీటీడీ చైర్మన్ కూడా కొద్ది రోజులు క్రితం రాజీనామా చేశారని, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో, కానీ ఈ ఫిల్మ్ క్లబ్‌లో కానీ ఇంకా ఎందులో అయిన గత ప్రభుత్వం పెద్దలు ఉన్నారో వారికి వారీగా తప్పుకోవాలని, రామానాయుడు స్టూడియోలో కేటాయించిన 5 ఎకరాలు స్థలం ఏదైతే ఉందో అది ఇంకా అలాగే మీకోసం ఎదురు చూస్తుందన్నారు. నా సాయ శక్తులు క్లబ్ అభివృద్ధి కి కృషి చేస్తానని గంటా శ్రీనివాసరావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో ఫిలింనగర్ క్లబ్ కోర్ కమిటీ సభ్యులు కె.ఎస్ రామారావు, సినీ నిర్మాత అశోక్ పాల్గొన్నారు.

కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యోగా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : విశాఖపట్నంలోని కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, పత్రిజీ పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ తో కలిసి మింది లోని జెడ్పి హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించింది. ఈ వేడుకల్లో 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీంతో పాటు పిలకవానిపాలెం సంఘంలో కోరమాండల్ నిర్వహించిన యోగా వేడుకలో 78 మంది మహిళలు పాల్గొన్నారు. రెండు ఈవెంట్‌లు యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం ఆరోగ్యం శ్రేయస్సు కోసం దాని సమగ్ర విధానాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

ఏ క్యూజె కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం గల ఏ క్యూజే సెంటర్ ఫర్ పీజీ స్టడీస్ లో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి సుధారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఉదయం లేవగానే తెల్లవారుజామున ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు ఈ యొక్క యోగ చేసినట్లయితే ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంగా ఉండటం జరుగుతుంది. బాడీలో ప్రతి పార్ట్ కూడా కదులుతాయి ఎక్సైజ్ చేయడం చాలా అవసరమని ప్రతి ఒక్క విద్యార్థి మన జీవితంలో యోగ ప్రాముఖ్యమని విద్యార్థులకు వివరించిన డాక్టర్ పి సుధారాణి. యోగ అని అర్థం ఐక్యం పొద్దున్నే ఐదు నుండి ఆరు వరకు ఈ యొక్క ఐక్యం చేసినట్లయితే మెడ నడుము మోకాలు నొప్పులు పూర్తిగా నయమవుతాయని. అంతర్జాతీయ యోగ దినోత్సవం భారత్ ప్రధాని నరేంద్ర మోడీ 2016లో చండీగఢ్లో అంతర్జాతీయ గుర్తించారు యోగ శరీరక ఆరోగ్యానికి ఆరోగ్యానికి మేలు చేస్తుంది అదే సమయంలో మానసంగా ప్రయోజనాలను కూడా అందిస్తుంది మనసులో ఒత్తులు లేకుండా చేస్తుంది. అద్భుతమైన ప్రదేశాల గురించి తెలుసుకుందాం ప్రాచీన వాయువులో యోగా భాగం రోజు యోగ చేయటం వల్ల శరీరక ఆరోగ్యంగా ఉంటుంది యోగ 1500 బీసీ లో భారత దేశంలో ఉద్భవించిందని నమ్ముతారు. ఆ తరువాత అది భారతీయ సంస్కృతిక భాగమైంది యోగ యొక్క తత్వశాస్త్రం మరియు విజ్ఞాన శాస్త్రానికి ప్రతి సంవత్సరం నివాళులర్పిస్తు ఉన్నది. తెలుసుకున్నప్పుడు పరవాహంసగా ఎంతో సంతోషిస్తారు ప్రత్యేకంగా లేదా పరోక్షంగా యోగ పై ప్రస్తుత ప్రపంచం చూపుతున్నట్లు ఆసక్తి 100 సంవత్సరాల క్రితం పరమహంస యోగానంద గారు భారతదేశం నుండి అమెరికా కు అందించిన బోధనలు పర్వ వశానమే అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జూన్ 21 నాడు జరుపుకుంటారు ఈ కార్యక్రమంలో విద్యాపకులు, విద్యార్థులు కళాశాల డైరెక్టర్ పి సుధారాణి ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ఈనెల 24 వ తేది నుండి ప్రతి సోమవారం ఉదయం పది గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ .మల్లికార్జున ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖ పట్నం జిల్లా కలెక్టర్ వారి కార్యలయ సమావేశ మంది రంలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కార్యక్రమం నిర్వహించ ˘బడు తుందన్నారు. సదరు కార్య క్రమంలో ప్రజా సమస్యలపై దరఖాస్తులను జిల్లా కలెక్టరు, జిల్లా అధి కారులు స్వయంగా స్వీకరించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

హోంమంత్రిని అభినందించిన పెదిరెడ్డి శ్రీను కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పెద్దిరెడ్డి శ్రీను కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు, హెూం మంత్రిగా పదవి చేపట్టినందుకు అనితను కలిసి శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెదిరెడ్డి నాగ వెంకటరమణ, గంటా బాబురావు, పెదిరెడ్డి నాని పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో కళా జాతర

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి సెక్టార్ పరిధిలోని, రాతి చెరువు, ఆదిత్య నగర్ అంగన్వాడీ కేంద్రాలలో శనివారం బాల్య వివాహాలు, బాలింతలకు ఇచ్చే సంపూర్ణ ఆరోగ్య పోషక ఆహారంపై పిల్లల తల్లులకు కళా జాతర రూపంలో అవగాహన కల్పించారు. కళాకారులు వివిధ రూపాలలో ఆట, పాటలతో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ పెందుర్తి సెక్టార్ సూపర్ వైజర్ వి. గీతా లక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్తలు ఎం.నాగమణి, కె.జానకి, ఆయా శ్రావణి, సచివాలయం ఏఎన్ఎం లు ప్రబావతి, మహిళా పోలీస్ నవ్య, ఆశ కార్యకర్త ఉమా, మహిళా మండలి సభ్యులు కె.లక్ష్మీ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ బ్రోకరేజీల నుండి బలమైన మద్దతును అందుకున్న స్టాన్లీ లైఫ్‌స్టైల్స్ ఐపీఓ

విశాలాంధ్ర - విశాఖపట్నం : దేశీయంగా అభివృద్ధి చెందిన సూపర్-ప్రీమియం మరియు లగ్జరీ ఫర్నిచర్ బ్రాండ్ స్టాన్లీ లైఫ్‌స్టైల్స్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ) కోసం ప్రముఖ బ్రోకరేజ్‌ల నుండి "సబ్‌స్క్రైబ్" రేటింగ్‌ను అందుకుంది, ఇది బిడ్డింగ్ మొదటి రోజున పూర్తిగా సబ్‌స్క్రైబ్ చేయబడటానికి దారితీసింది, ఇది కంపెనీ బ్రాండ్ మరియు లగ్జరీ ఫర్నిచర్ మార్కెట్లో దాని వృద్ధి సామర్థ్యం పై పెట్టుబడిదారుల బలమైన విశ్వాసాన్ని సూచిస్తుంది. విశ్లేషకులు ప్రధానంగా ఈ ఐపిఓ గురించి వెల్లడించిన ప్రధాన అంశాలలో స్టాన్లీ లైఫ్‌స్టైల్స్ యొక్క బలమైన వ్యాపార నమూనా ఒకటి కాగా విభిన్న ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో మరొకటిగా నిలిచింది. సోఫాలు, ఆర్మ్ చైర్స్, కిచెన్ క్యాబినెట్‌లు, బెడ్‌లు, పరుపులు మరియు దిండ్లు వంటి అనేక రకాల గృహ పరిష్కారాలతో పాటుగా విస్తృత శ్రేణి లగ్జరీ ఫర్నిచర్ వస్తువులను కంపెనీ అందిస్తుంది. దీని కస్టమర్లు 300 కంటే ఎక్కువ రంగుల్లో ఉన్న 10 రకాల లెదర్స్ మరియు ఫ్యాబ్రిక్స్ నుండి ఎంచుకోవచ్చు.

కాంక్రీట్ మిక్సర్ ట్రక్కుల నిర్లక్ష్యం

ప్రమాదాల బారిన వాహనదారులు

విశాలాంధ్ర - పరవాడ : కాంక్రీట్ మిక్సర్ ట్రక్కుల నిర్లక్ష్యంతో వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఊటగెడ్డ కూడలి సమీపంలోని మిక్సర్ ప్లాంట్ నుంచి తరచూ ఫార్మాసిటీ, లంకెలపాలెం ప్రాంతాలకు కాంక్రీట్ మిక్సర్ ట్రక్కులు రాకపోకలు సాగిస్తున్నాయి. మితి మీరిన వేగంతో తిరగడంతో ఈ ట్రక్కుల నుంచి కాంక్రీట్ రోడ్డు మీద జారి పడుతోంది. దీంతో వాహనదారులు ప్రమా దాలకు గురవుతున్నారు. సినిమాలు హాల్, సబ్ స్టేషన్, మండల పరిషత్ కార్యాలయం కూడళ్ళ మలుపుల వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అసలే ప్రమాదకర మలుపులు పైగా రోడ్డుపై పడ్డ కాంక్రీటుతో వాహనాలు స్కిడ్ అయి గాయాల బారిన పడుతున్నారు. నిత్యం వందలాది మంది కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, ప్రజలు ఈ మార్గం గుండానే వెళ్తూ వస్తూ ఉంటారు. అయితే ఈ రోడ్డు మీద పడ్డ కాంక్రీట్ వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే తడి ఆరిన కాంక్రీట్ బూడిదగా మారి వాహనాల వేగానికి, గాలికి ఎగిరి ప్రయాణికుల కళ్ళల్లో పడటమే కాకుండా, రోడ్డుకి ఇరువైపు ఉన్న దుకాణాలు, ఇళ్లల్లోకి చేరుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా రాకపోకలు సాగిస్తున్న కాంక్రీట్ మిక్సర్ ట్రక్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

500 స్టోర్‌ల మైలురాయిని చేరుకున్న క్రోమా

విశాలాంధ్ర - విశాఖపట్నం : క్రోమా తమ 500వ స్టోర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది కంపెనీ వృద్ధి మరియు విస్తరణ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. 'హ్యాపీ 500 టు యు' ప్రచారాన్ని ప్రారంభించడంతో ఈ సందర్భాన్ని వేడుక జరుపుకుంటున్నారు. దేశవ్యాప్తంగా నిరంతరంగా విస్తరిస్తున్న వినియోగదారుల కు అధిక-నాణ్యత కలిగిన ఎలక్ట్రానిక్స్ మరియు అసాధారణమైన కస్టమర్ సేవను అందించడంలో చూపుతున్న అచంచలమైన నిబద్ధత కోసం క్రోమా చేస్తున్న ప్రయత్నాలను ఇది నొక్కి చెబుతుంది. ఈ అద్భుతమైన విజయాన్ని వేడుక చేయటం తో పాటుగా , కస్టమర్‌లకు కృతజ్ఞతలు తెలిపేందుకు క్రోమా ప్రత్యేక ప్రమోషన్ కార్యక్రమంను ప్రారంభించింది. జూన్ 19 నుండి జూన్ 23 వరకు, క్రోమా స్టోర్‌లలో, క్రోమా డాట్ కామ్, మరియు టాటా న్యూ లోని షాపర్‌లందరూ చెక్అవుట్ వద్ద కూపన్ కోడ్ ' హెచ్ 500 టి యు ని ఉపయోగించడం ద్వారా తమ కొనుగోళ్లపై 10శాతం తగ్గింపును పొందవచ్చు. ఈ పరిమిత-సమయ ఆఫర్ అనేది వినియోగదారులు చూపుతున్న అచంచలమైన మద్దతు మరియు విశ్వసనీయతకు క్రోమా యొక్క ధన్యవాదాలు తెలిపే మార్గం. ముఖ్యంగా, కూపన్‌కు ఎటువంటి వినియోగ పరిమితులు లేవు మరియు క్రోమా స్టోర్‌లలో, క్రోమా డాట్ కామ్ మరియు టాటా న్యూ తో సహా అన్ని సేల్స్ ఛానెల్‌లలో ఇది వర్తిస్తుంది కాబట్టి ప్రమోషన్ మరింత ప్రత్యేకమైనది. క్రోమా ఇన్ఫినిటీ రిటైల్ లిమిటెడ్ డిప్యూటీ శిబాశిష్ ఈ మైలురాయి గురించి వివరించారు.